క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



నందిగామ : మండలంలోని ఏటిపట్టు గ్రామ మైన జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలవారు టీడీపీని వీడి శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జొన్నలగడ్డకు వచ్చిన జగ్గయ్యపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను సమక్షంలో వారు పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

వార్డు సభ్యుడు మోషేకు నివాళి



మల్కాపురం(జగ్గయ్యపేట):మండలంలోని మల్కాపురం పదోవార్డు సభ్యుడు సాంపొంగు నాగేశ్వరరావు అలియాస్ మోషే(30)శుక్రవారం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు, కౌన్సిలర్ సామినేని వెంకట కృష్ణప్రసాద్ శనివారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాగేశ్వరరావు కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

లారీ బోల్తా.. ఇద్దరికి గాయాలు



జగన్నాథపురం(వీరులపాడు): మండలంలోని జగన్నాథపురం గ్రామ సమీపంలోని మలుపు వద్ద ఓ లారీ అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటన శనివారం చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు ఛత్తీస్‌ఘడ్ నుంచి వస్తున్న లారీ తెల్లవారుజాము సమయంలో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు గాయాలయ్యాయి. గ్రామస్తులు స్పందించి క్షతగాత్రులను హుటాహుటిన నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహాలక్ష్మణుడు తెలిపారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

నందిగామ: పట్టణంలోని విజయవాడ రోడ్డులోగల స్వర కెఎమ్ఆర్ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి పీఆర్వో జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు జి.అవినాష్, జి.కిరణ్‌బాషా ఈ శిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జగన్‌మోహనరావు గెలుపు కోరుతూ ప్రచారం



కంచికచర్ల : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కంచికచర్ల మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) గెలుపు కోరుతూ కంచికచర్లలో శనివారం వారు ఇంటింటికీ ఎన్నికల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నందిగామ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించే కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మేలు చేకూరిన వారంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందాలంటే మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి డాక్టర్ జగన్‌మోహనరావు, కేశినేని నానిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, నాయకులు దాసరి రాము, దేవిరెడ్డి శ్రీనివాసరావు, నారిశెట్టి శ్రీనివాసరావు, యర్రంశెట్టి బాలయ్య, బడేటి మల్లి, గ్రంధి ఆదిత్య, మాడుగుల సామ్యేలు, శేషం మధుబాబు, ఆంజనేయులు, తంగిరాల సృజినీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నాడి తెలిసిన వైద్యుడు

- నందిగామపై డాక్టర్ జగన్‌మోహనరావు పట్టు
- అన్నకు అండగా ఎమ్మెల్సీ అరుణకుమార్
- ప్రజామద్దతుతో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ
- డీలా పడిన టీడీపీ
- అంటీముట్టనట్లుగా దేవినేని వర్గం
- సొంతనాయకులను సైతం నమ్మలేని దుస్థితిలో టీడీపీ



పేరకలపాడులో అభిమానుల కోరిక మేరకు వారితో ఫొటో దిగుతున్న డాక్టర్ జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: నందిగామ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను వరుసగా రెండోసారి సైతం ఎగురవేసేందుకు ఆపార్టీ శ్రేణులు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సోదరుల నేతృత్వంలో ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాయి. టీడీపీకి కంచుకోటగా ఉన్న నందిగామను గత ఎన్నికల్లో చేజిక్కించుకోవడమే కాకుండా విజయ జైత్రయాత్రను కొనసాగించేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు నూతనోత్తేజంతో ముందుకు సాగుతుండగా, చేజారిన నియోజకవర్గాన్ని తిరిగి దక్కించుకునేందుకు టీడీపీ విశ్వప్రయత్నం చేస్తోంది. ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు ప్రజల నాడి తెలిసినా వైద్యుడిగా నియోజకవర్గంలో ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ..ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ఐదేళ్లుగా ప్రజాభిమానాన్ని చూరగొన్నారు.

కంచుకోట బద్దలు..

నందిగామ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. స్థానిక సంస్థలు మొదలుకుని అసెంబ్లీ ఎన్నికల వరకు ఏ ఎన్నికలు జరిగినా టీడీపీ తన ఆధిపత్యాన్ని నిలుపుకుంటూ వచ్చింది. టీడీపీ ఏర్పాటయ్యాక 1983 నుంచి ఇప్పటివరకు నందిగామకు ఓ ఉపఎన్నికతో కలిపి మొత్తం పదిసార్లు ఎన్నికలు జరుగగా ఎనిమిదిసార్లు టీడీపీ గెలిచింది. 1989లో కాంగ్రెస్ గెలువగా, 2019లో 10881 ఓట్లతో వైఎస్సార్‌సీపీ తరపున డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఘనవిజయం సాధించడం ద్వారా 25ఏళ్ల తర్వాత టీడీపీ కంచుకోటను బద్దలుకొట్టిన వ్యక్తిగా నందిగామ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారు. గత తొమ్మిది సాధారణ ఎన్నికల్లో విజేతలు సాధించిన మెజార్టీల్లోనూ డాక్టర్ జగన్‌మోహనరావుది రెండో అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. 1999లో టీడీపీ తరపున పోటీచేసిన దేవినేని ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్‌పై 23511ఓట్ల ఆధిక్యతతో గెలుపొందడమే ఇప్పటివరకు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీగా ఉంది.

నిత్యం ప్రజల మధ్యనే..

వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా డాక్టర్ జగన్‌మోహనరావు 2014లో స్వల్ప ఓట్లతేడాతో ఓటమిపాలైనప్పటి నుంచి అలుపెరగని పోరాట యోధుడిలా ఐదేళ్లపాటు ప్రజల మధ్యను ఉండి వారి పక్షాన అనేక పోరాటాలు చేయడం ద్వారా ప్రజామద్దతును కూడగట్టారు. 2019లో వైఎస్సార్‌సీపీ తరపున విజయకేతనం ఎగురవేయడం ద్వారా ప్రజల్లో తనపట్టును నిరూపించారు. తొలి ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ నిరాశ చెందకుండా నందిగామలోనే ఆస్పత్రి ఏర్పాటు చేసుకుని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటమే 2019లో తన గెలుపునకు ప్రధానకారణమని భావించిన డాక్టర్ జగన్‌మోహనరావు, ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఐదేళ్లుగా అదే ఒరవడిని కొనసాగిస్తూ నిత్యం ప్రజలతో మమేకమై పనిచేయడం విశేషం.

స్వీయ నిర్ణయాలతో ముందుకు..

నియోజకవర్గంలో టీడీపీలో ఆపార్టీకి వెన్నుదన్నుగా ఉండే ఆ సామాజికవర్గం ఆధిపత్యం అనాదిగా కొనసాగుతుండగా, తంగిరాల సౌమ్య తనతండ్రి మరణానంతరం జరిగిన ఉపఎన్నికలో ఆమె ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ పాలనా వ్యవహారాలన్నీ ఆ సామాజికవర్గ నాయకుల చెప్పుచేతల్లోనే ఉండిపోయాయి. వారి అనుమతి ఉంటేగాని రాజకీయంగా అడుగు ముందుకు వేయలేని దుస్థితి ఆనాటి నుంచి నేటివరకు కొనసాగుతుండటం టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్యకు పెద్ద మైనస్‌గా మారింది. ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు స్వీయ నిర్ణయాలతో ముందుకుసాగుతూ ఈ ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేయడంతో ఎన్నికల ప్రచారంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు.

అభివృద్ధిపై చెరగని ముద్ర..

ఎన్నికల్లో ఓడించినా..మరోసారి గెలిపించినా పదేళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఆయన సోదరుడు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ ప్రజలలో ఒకరిగా కలిసిపోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం డాక్టర్ అరుణకుమార్‌ను అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఆతర్వాత శాసన మండలి సభ్యునిగా అవకాశం కల్పించడంతో ఈ అపూర్వ సహోదరులు నియోజకవర్గంలో మునుపెన్నడూలేని అభివృద్ధిని ప్రజలకు చూపించి, అభివృద్ధిపై తమదైన ముద్ర వేశారు. విద్య, వైద్యరంగ అభివృద్ధితోపాటు ప్రధాన రహదారుల విస్తరణ, ఆర్‌డీవో కార్యాలయం, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, 100పడకల ఆస్పత్రి పనులు ప్రారంభించడం తదితర అభివృద్ధి పనులతో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నందిగామ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారు.

సొంత పార్టీ నేతలను నమ్మలేని స్థితిలో టీడీపీ..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతూ భారీమెజార్టీ సాధించే దిశగా దూసుకుపోతుండగా, తెలుగుదేశం పార్టీ మాత్రం సొంత పార్టీ నేతలను నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఇమడలేక పార్టీని వీడిన కొందరు అసమర్థ నాయకులను పక్కన పెట్టుకోవడమే కాకుండా వారిపైనే విజయ భారాన్ని పెట్టడంతో అప్పటివరకు పార్టీ కోసం పని చేసిన నాయకులు స్తబ్దుగా ఉండిపోయారు. అసమర్థుల మాటలు నమ్మి పలువురు అధికార పార్టీ నాయకులకు డబ్బు ఎర చూపి టీడీపీలో చేర్చుకున్నప్పటికీ, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ తన రాజకీయ చతురతతో తిరిగి వారిని వైఎస్సార్ సీపీలోకి తీసుకురావడంతో తమ పాచిక పారలేదంటూ టీడీపీ నాయకులు డీలాపడ్డారు. అంతే కాకుండా టీడీపీకి వెన్నుదన్నుగా నిలిచే ఓ సామాజికవర్గం యువత కూడా చదువులు, ఉద్యోగాల పేరుతో స్థానికంగా ఉండకపోవడం కూడా పెద్దఇబ్బందిగా మారిందని ఆపార్టీ నాయకుల నుంచే గుసగుసలు వినిపిస్తున్నాయి.

అంటీ ముట్టనట్లుగా దేవినేని వర్గం..

నందిగామపై తిరిగి పట్టు సాధించడం సంగతి దేవుడెరుగు..రోజురోజుకు డీలాపడుతున్న పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని ఎలా నింపాల్లో అర్థంగాక టీడీపీ నాయకత్వం తలలపట్టుకుంటోంది. మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు టీడీపీలో ప్రాధాన్యం తగ్గిపోవడంతో ఆయన అనుచరులు, అభిమానులు కూడా ఎన్నికల వ్యవహారాల్లో అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. ఓవైపు వందలాది కోట్లతో నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం.. అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో వైఎస్సార్ సీపీ బలం ప్రజల్లో మరింత పెరిగింది. ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు నామినేషన్‌కు వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా హాజరై తమ మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలా నందిగామలో వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ మెజార్టీ సాధించే దిశగా నూతనోత్సాహంతో ముందుకు సాగుతోంది. మరోవైపు ఎమ్మెల్యే సోదరుల రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాలను ఎదుర్కొవడంలో టీడీపీ క్యాంపు విఫలమవుతుండటంతో ఆపార్టీ శ్రేణులు రోజురోజుకు డీలాపడుతుండటం నందిగామ రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

డీబీటీ ద్వారా ప్రజలకు రూ.2.70లక్షల కోట్లు



పెద్దాపురం(వీరులపాడు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించుకుంటే అన్నివర్గాలకు మంచి జరుగుతుందని ఎంపీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనే అందుకు నిదర్శమని ఆమె గుర్తుచేశారు. మండలంలోని పెద్దాపురంలో వైఎస్సార్ సీపీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)ల గెలుపుకోరుతూ ఆపార్టీ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ పాలనలో వీరులపాడు మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని గుర్తించి అందరూ ఈ ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని ఓటర్లను కోరారు. ఈసందర్భంగా ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనకు, ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని ప్రజలను కోరారు. ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు రూ.2.70లక్షల కోట్లను డీబీటీ రూపంలో అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని వివరించారు. అదేవిధంగా మండలంలోని అల్లూరు, జుజ్జూరు తదితర గ్రామాలలో ఆయా గ్రామాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ గెలుపునకు సహకరించాలని ప్రజలను కోరారు.

ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచులు నిప్పులపల్లి శాంతమ్మ, బందెల రాణి, రమావత్ కోటి, సొసైటీ చైర్మన్ ఆవుల ప్రసాద్, నాయకులు ఆవుల మాధవి, పూలా రాంబాబు, కోటేరు సత్యనారాయణరెడ్డి, బవిరిశెట్టి లక్ష్మి, షేక్ నాగుల్‌మీరా, వేమూరి ఆదాం, పూలా పుల్లయ్య, అకుల అంజియ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభం



ఓటేసేందుకు వచ్చిన ఉద్యోగులు



జగ్గయ్యపేటలో పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియను పరిశీలిస్తున్న నరేందర్‌సింగ్ బాలి

జగ్గయ్యపేట:సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంతోపాటు జిల్లాలోని ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ రెండుగంటలు ఆలస్యంగా ప్రారంభమై, సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. అసెంబ్లీ, పార్లమెంట్‌కు వేర్వేరు బ్యాలెట్ పత్రాలను అధికారులు ఉద్యోగులకు అందజేయగా, వారు తమ ఓటుహక్కును వినియోగించుకుని సీల్డ్ కవర్లను బాక్సుల్లో వేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఆయా కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు నరేందర్‌సింగ్ బాలి, నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆర్.వెంకటేశ్వర్లు పరిశీలించారు. మొత్తం 2023 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉండగా, మొదటిరోజు 479మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆది, సోమవారాల్లోనూ ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని ఆర్వో వెంకటేశ్వర్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఏఆర్వోలు పర్యవేక్షించారు.

నందిగామలో 494 ఓట్లు పోలింగ్..

నందిగామ: పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. మధ్యాహ్నం 1:30 కి ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం ఆరుగంటల వరకు కొనసాగింది. మొత్తం 1,968 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా వాటిలో శనివారం 494 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కోసం ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్వో ఎ.రవీంద్రరావు తెలిపారు.

400 మద్యం సీసాలు స్వాధీనం



నందిగామ: అక్రమ మద్యం రవాణాకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని నందిగామ ఏసీపీ డాక్టర్ బి.రవికిరణ్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం మధిర ప్రాంతం నుంచి ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు 400 మద్యం సీసాలను తీసుకొని నందిగామ వైపు వస్తుండగా శనివారం నందిగామ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు వివరించారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ హనీష్, ఎస్సై దుర్గామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీదే విజయం: సామినేని



రామిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న విప్ ఉదయభాను



ప్రచారంలో పాల్గొన్న అభిమానులు

నందిగామ: రాష్ట్రంలో మళ్లీ తమ వైఎస్సార్‌సీపీనే అధికారం చేపట్టబోతోందని ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి, సామినేని ఉదయభాను అన్నారు. ఆవిషయాన్ని ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్రస్థాయి సర్వేసంస్థలు వెల్లడించాయని గుర్తుచేశారు. నందిగామ మండలం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి, కొణతమాత్మకూరు, దాములూరు, తొర్రగుడిపాడు గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి గమనించి ఈ ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల ప్రజలు ఉదయభాను ఘనంగా స్వాగతం పలికారు. ఉదయభానుకు మహిళలు హారతులిచ్చి ఆయనను ఆశీర్వదించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా మనరాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమపథకాలు అందాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే ఆ సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో నియోజకవర్గంలో కేవలం ఐదేళ్లలో వందలాది కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను గ్రామస్థాయికి తీసువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈనెల 13వతేదీన నిర్వహించే ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని), జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఏటిపట్టు గ్రామాల నాయకులు దేవినేని రామారావు, మేడా కోటేశ్వరరావు, గాదెల వెంకటేశ్వరరావు, కనగాల వెంకటేశ్వరరావు, లగడపాటి వీరయ్య, దేవినేని నాగేశ్వరరావు, చావా సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో

ఎమ్మెల్సీ అరుణకుమార్



మన నందిగామ-మన మేనిఫేస్టోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్, నాయకులు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నందిగామ నియోజకవర్గ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం రాత్రి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'మన నందిగామ-మన మేనిఫేస్టో'ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ గత పాలకుల మాదిరిగా కాకుండా నందిగామను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే వందలాది కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించినట్లు వివరించారు. ప్రజల ఆకాంక్ష మేరకు నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తున్నామని, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్ని అడ్డుకోవాలని చూసినా వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సహకారంతో నందిగామను నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావుకే దక్కిందని అరుణకుమార్ పేర్కొన్నారు. ప్రజల పూర్తి మద్దతుతో కేంద్రీయ విద్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, రహదారుల విస్తరణ, అభివృద్ధి, 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, రెండు వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్ నిర్మాణం చేపట్టామని వివరించారు. గ్రామాల్లో సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, జగనన్న పాలవెల్లువ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీ, కంచికచర్ల-పెద్దాపురం రహదారి రోడ్డు విస్తరణ, అభివృద్ధి, కంచికచర్లలో హైటెన్షన్ విద్యుత్ లైన్‌మార్పుతోపాటు కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణం చేసి చూపించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, నాయకులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, బోడపాటి బాబురావు, కన్నెకంటి జీవరత్నం, ఓర్సు జ్వాలా, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, వడ్డెల్లి శ్రీను పాల్గొన్నారు.

మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు..

- వేదాద్రి ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు, వెంకటమ్మ కట్ట ఎత్తిపోతల పథకం, గుడిమెట్ల ఫేజ్-3 ఎత్తిపోతల పథకం నిర్మాణం
- కృష్ణానది నుంచి వేర్వేరు పైప్‌లైన్‌ల ద్వారా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లోని ఇళ్లకు రక్షిత మంచినీటి సరఫరా
- నందిగామలో ఇంటింటికీ ఉచితంగా కుళాయి కనెక్షన్ ఏర్పాటు
- నందిగామలోని అనాసాగరం నుంచి అంబారుపేట బైపాస్ వద్దనున్న వై జంక్షన్ వరకు ఉన్న రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ ఏర్పాటు.
- నందిగామలో నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రిని, వైద్య కళాశాలగా అభివృద్ధి చేయడం.
- నందిగామలో ఆటోనగర్, కంచికచర్ల సమీపంలో లారీ స్టాండ్ ఏర్పాటు చేయడం.
- నందిగామలో పార్కులు, క్రీడా మైదానం ఏర్పాటుకు చర్యలు
- ఈనాం భూములు, 22ఏ పరిధిలోని భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం, రైతుపేట, చెరువుబజారు, డీవీఆర్ కాలనీ ప్రజలకు పట్టాలు మంజూరు చేయించడం.
- నందిగామలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం.
- నందిగామ, కంచికచర్లలో కాపు కల్యాణ మండపాల నిర్మాణం
- నందిగామ, కంచికచర్ల ఆర్టీసీ బస్టాండ్‌ల ఆధునికీకరణ
- కంచికచర్ల చెరువును మంచినీటి చెరువుగా అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు.
- కంచికచర్ల మహిళా డిగ్రీ కళాశాలకు భవనం నిర్మించి విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాలలో కొనసాగుతున్న కళాశాలను కంచికచర్లకు తీసుకురావడం.
- కంచికచర్ల-పరిటాల ఆంజనేయస్వామి విగ్రహం వరకు ఉన్న రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ ఏర్పాటు చేయటం.
- ఏటూరు-మోగులూరును కలిపేలా కృష్ణానదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి
- నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నందిగామ మండలంలోని పెద్దవరం, వీరులపాడు మండలంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయటం.
- చందర్లపాడు, కంచికచర్ల మండలాల పరిధిలోని కృష్ణానదిలో ప్రత్యేకంగా పాయలు ఏర్పాటు చేసి ఎత్తిపోతల పథకాల నిర్వహణకు సరిపడ కృష్ణాజలాలను మళ్లించడం.
- నియోజకవర్గానికి రెండు వైపులా ఉన్న కృష్ణా, మునేటి నదుల నుంచి నీరు వృధాగా పోకుండా అవసరమైన చోట చెక్‌డ్యాంల నిర్మాణం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ వర్గాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం
- కీసర నుంచి నందలూరు మీదుగా వీరులపాడు వెళ్లే రహదారిని విస్తరించి అభివృద్ధి చేయుట
- కంచికచర్ల పట్టణంలో అంబేద్కర్ కాలనీ, మోడల్ కాలనీ, డీవీఆర్ కాలనీలలో మంచినీటి ట్యాంకుల నిర్మాణం
- కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు, నందిగామ మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడం.
- అన్ని గ్రామాల్లో హిందూ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిస్టియన్లకు శాశ్వత శ్మశాన వాటికల ఏర్పాటు, వాటి అభివృద్ధి.
- రైతుల కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంట పొలాలకు వెళ్లే డొంకరోడ్లు, ఆయా గ్రామాలను అనుసంధానం చేసే లింకురోడ్లను అభివృద్ధి చేయడం.

ఫార్మసీ విద్యార్థులు ఇండస్ట్రీ సందర్శన

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థి దశలోనే మందుల తయారీ ప్రక్రియపై అవగాహన పెంచుకునేందుకు సిద్ధార్థ ఫార్మసీ విద్యార్థులు శనివారం ఇండస్ట్రియల్ విజిట్ చేశారు. అందులో భాగంగా సూరంపల్లిలోని ఏపీటీ ఫార్ములేషన్స్ కంపెనీని సందర్శించి మందులు, క్యాప్సూల్స్ వంటి వివిధ డోసేజ్ ఫామ్స్ తయారీలో ఉపయోగించే పరికరాలు, పాటించే విధానాలను తెలుసుకున్నారు. తయారైన మందుల నాణ్యతను పరీక్షించే పద్ధతులను నిపుణులను అడిగి తెలుసుకున్నారు.

పింఛన్..టెన్షన్

- పింఛన్‌కోసం రోజుల తరబడి ఎదురుచూపులు..
- అవసరాలకు నగదు లేక అవస్థల్లో వృద్ధులు
- పింఛన్‌దారులతో బ్యాంకులు కిటకిట
- చంద్రబాబు తీరే కారణమని మండిపాటు



నందిగామలో బ్యాంక్ క్యూలైన్‌లో వేచిఉన్న పింఛన్‌దారులు



పెనుగంచిప్రోలు ఆంధ్రాబ్యాంక్‌లో పింఛన్ దారులు



అల్లూరు సెంట్రల్ బ్యాంకు వద్ద వేచి ఉన్న పింఛన్ దారులు

పెనుగంచిప్రోలు: మే నెల ప్రారంభమై నాలుగు రోజులు గడిచినా ఒకటోతేదీ పొద్దేనే అందే పింఛన్ నగదు ఇప్పటి వరకు అందకపోవడంపై పింఛన్‌దారులు ఆందోళన చెందుతున్నారు. 58నెలలుగా సజావుగా అందుతున్న పింఛన్, రెండునెలలుగా సరిగా అందకపోతుండటంపై తమకు ఈ ఇక్కట్లేమిటని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన అనుయాయుల కారణంగానే పింఛన్ పంపిణీపై నీలినీడలు కమ్ముకోవడంపై పింఛన్‌దారులు మండిపడుతున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారు 25వేల మందికిపైగా పింఛన్‌దారులకు ఈనెల పింఛన్ నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమకాగా, ఆ నగదును తీసుకునేందుకు లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరిగాల్సి వస్తోంది. అన్ని గ్రామాల్లో బ్యాంకులు లేకపోవడం..కొందరికి బ్యాంకు ఖాతాలు మనుగడలో లేకపోవడం..ఇంకొందరి బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్‌కాకపోవడం..ఆయా బ్యాంకులకు వెళ్లేందుకు కిలోమీటర్ల కొద్దీదూరం ప్రయాణించాల్సి వస్తుండటం..వయోభారం..అనారోగ్యం ..ఆయా బ్యాంకుల్లో ఏర్పడుతున్న సర్వర్ సమస్యలు..పింఛన్ నగదులో రెండుమూడొందలు చార్జీలకే కేటాయించాల్సి వస్తుండటం ఇలా అనేక సమస్యలు పింఛన్‌దారులను ఇబ్బందిపెడుతున్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా ఠంఛన్‌గా అందే పింఛన్ నగదు, రెండు నెలలుగా అనేక వ్యయప్రయాసలను ఓర్చుకుంటున్నప్పటికీ రోజుల తరబడి తీవ్రజాప్యం సాగుతుండటంపై పింఛన్‌దారులు మండిపడుతున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం సచివాలయ వలంటీర్ల ద్వారా ఐదేళ్లుగా సజావు అందించిన పింఛన్‌ను, ఎన్నికలను అడ్డుపెట్టుకుని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం టీడీపీ అధినేత చంద్రబాబు, డెమోక్రసీ ఫర్ సిటిజన్ ఫోరం పేరుతో మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తదితరులు దుర్మార్గపు చర్యల కారణంగా తమకీ ఈ పింఛన్ కష్టాలు వచ్చాయని పింఛన్‌దారులు మండిపడుతున్నారు. పింఛన్‌దారుల అభిప్రాయాలు..వారి మాటల్లోనే..

ఎండను తట్టుకోలేక..



పింఛన్ కోసం నాలుగు రోజులుగా బ్యాంకులు జనంతో కిటకిటలాడుతున్నాయి. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో తట్టుకోలేకపోతున్నాం. గతంలో పింఛన్ ఇంటివద్దే అందగా, ఇప్పుడు పింఛన్ కోసం బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారు.

–చిన్నగోపయ్య, పెనుగంచిప్రోలు

15 కిలోమీటర్లు నుంచి వచ్చాను..



మా ఊళ్లో బ్యాంక్ లేదు. పింఛన్ కోసం 15 కిలోమీటర్ల దూరంలోని మండల కేంద్రం పెనుగంచిప్రోలుకు వచ్చాను. మండుటెండలో ఆపసోపాలు పడుతూ రావాల్సి వచ్చింది. పింఛన్‌దారులను ఇలా ఇబ్బందిపెట్టడం తగదు.

–నాగరత్నమ్మ, వెంగనాయకునిపాలెం

అవస్థలు పడుతున్నాం..



నేను నడవలేను. మార్చి నెల వరకు వలంటీర్ ఇంటివద్దకు వచ్చి పింఛన్ అందించారు. నేడు ఆ పరిస్థితి లేదు. బ్యాంకులకు వెళ్లి పింఛన్ తీసుకోవాలంటే ప్రాణం మీదకు వస్తోంది. ప్రస్తుతం మండుతున్న ఎండలకు బయటకు రాలేకపోతున్నాం.

–మందా వెంకటేశ్వర్లు, అల్లూరు

రెండురోజులు ఆగి రమ్మన్నారు..



నేను మాఊరు నుంచి పింఛన్ తీసుకుందామని శనివారం ఉదయాన్నే నందిగామలోని బ్యాంకు వద్దకు వచ్చాను. లైన్ లో నిలబెడితే తీరా నాదాకా వచ్చాక మంగళవారం రండి అని చెప్పారు. ఇప్పుడేమి చేయాలో నాకు పాలుపోవడం లేదు.

–జి సీతమ్మ, గోల్లమూడి, నందిగామ మండలం

ఆధార్ లింకు కాలేదన్నారు..



పింఛన్ తీసుకుందామని బ్యాంకుకు వస్తే బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు కాలేదని చెప్పారు. గతంలో ప్రతినెలా చక్కగా వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవాళ్లు. రెండు నెలలుగా మాలాంటి వాళ్లకు ఈ అవస్థలు తప్పడం లేదు.

–ఎస్.భారతి, సోమవరం, నందిగామ మండలం

ఏంటయ్యా మాకీ ఈ అవస్థలు



పింఛన్ కోసం రెండు నెలలుగా ఇదే ఇబ్బంది. మూడురోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నాను. ఈరోజు కూడా పింఛన్ నగదు అందలేదు. ఏవేవో సాకులు చెబుతున్నారు. మాలాంటి వాళ్లకు ఏంటయ్యా ఈ అవస్థలు. ఏమీ అర్థం కావడం లేదు.

– కె.కోటేశ్వరమ్మ, నందిగామ

కారణం చంద్రబాబే..



చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం ఎన్నికలను అడ్డంపెట్టుకుని వలంటీర్ల ద్వారా మాకు పింఛన్ అందకుండా చేశారు. చంద్రబాబు తన స్వలాభం కోసం మండుటెండలో మమ్మల్ని ఇబ్బంది పెట్టడం న్యాయం కాదు.

–మార్తమ్మ, చౌటపల్లి

క్లుప్తంగా

హెచ్‌ఎస్‌జీ కమిషనర్‌గా రామగంగాధర్ నియామకం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): హిందుస్థాన్ స్కౌట్ – గైడ్స్ (హెచ్‌ఎస్‌జీ) రాష్ట్ర నూతన కమిషనర్‌గా దొర్వాసుల రామగంగాధర్ నియమితులయ్యారు. ఆయనను కమిషనర్‌గా నియమిస్తూ ఢిల్లీలోని జాతీయ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు హెడ్ క్వార్టర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని హెచ్ ఎస్‌జీ కార్యాలయంలో మానికొండ శ్రీధర్ ఉత్తర్వు కాపీని రామగంగాధర్‌కు అందజేశారు. స్కౌట్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులను భాగస్వాములను చేసి వారికి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు



పటమట(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లాలోని మద్యం దుకాణాలు, బారుల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేశారు. శనివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ డి.చంద్రశేఖరరెడ్డి వివిధ బార్లు, మద్యం దుకాణాలు, వాక్ ఇన్‌స్టోర్‌లోని స్టాక్ వివరాలు, ఇండెంట్‌లు, బార్లు పాటించాల్సిన నియమాలను అమలు చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అంతకు ముందు బార్లలోని మద్యం బాటిళ్ల శాంపిళ్లను సేకరించారు. తనిఖీల్లో ఆయన వెంట సీఐ వెంకట కృష్ణమూర్తి, ఎస్‌ఐ రమేష్, ఎస్ఐ వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయ స్వామివారికి పూజలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పూర్వాభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని భీమన వారి పేటలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి శనివారం పంచామృత అభిషేకాలు, అర్చన నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, విశేష అలంకరణ, నాగవల్లిలతో అష్టోత్తర పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. విశేష పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి పంచ హారతుల సేవ నిర్వహించారు.

దళితుల ఆత్మగౌరవాన్ని టీడీపీ దెబ్బతీసింది

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): తెలుగుదేశం పార్టీ దళితులను ఓటు బ్యాంక్‌గానే చూశారు తప్ప, మనుషులుగా చూసిన పాపాన పోలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు బూదాల శ్రీనివాసరావు అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాలరాస్తున్న సుజనాచౌదరికి తగిన బుద్ధి చెబుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వించిపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఎవరైనా ఎస్సీగా పుట్టలనుకుంటారా..? అని దళిత వర్గాలను అత్యంత దారుణంగా కించపరచటమే తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు చేశారన్నారు. చంద్రబాబు బాటలోనే సుజనాచౌదరి సైతం దళితులను, వారి ఓట్లను కొనుగోలు చేస్తానని చెప్పటం దళితుల పట్ల వారికున్న ఉన్న వైఖరిని తెలియజేస్తుందన్నారు. పది వేల కోట్ల ప్రజా ధనాన్ని బ్యాంకుల నుంచి దోచుకున్న సుజనాచౌదరి పశ్చిమ నియోజకవర్గంలో దళితులను కొనుగోలు చేసి గెలవాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని అమ్ముకునే దుస్థితిలో లేరనే విషయాన్ని సుజనాచౌదరి గ్రహించాలన్నారు.

నేడు దళిత వర్గాల ఆత్మీయ సమ్మేళనం

టీడీపీ ఎమ్మెల్యేలు దళితులపై దాడులు చేస్తుంటే చంద్రబాబు ప్రోత్సహించారన్నారు. చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో ఎంత మందిని మంత్రులను చేశారు, ఉప ముఖ్యమంత్రులను చేశారో దమ్ముంటే చర్చకు రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో యావత్ దళిత జాతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవటానికి సిద్ధంగా ఉందని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో సుజనాచౌదరికి బుద్ధి చెప్పి ఆసిఫ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదే క్రమంలో ఈ నెల 5న దళిత వర్గాల ఆత్మీయ సమ్మేళనాన్ని పాతబస్తీలోని మాడపాటి క్లబ్‌లో నిర్వహిస్తున్నామని వివరించారు. సమావేశంలో నగర నాయకులు గాలి దుర్గారావు, దొడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ కానుకలు లెక్కింపు

కావవరం(ఇబ్రహీంపట్నం): కావవరం రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలు శనివారం లెక్కించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్. సత్యవతి, సూపర్‌వైజర్ పి. లక్ష్మి పర్యవేక్షణలో జరిగిన లెక్కింపులో ఏడాది కాలానికి రూ. 58,959 నగదు స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. ఆలయ అర్చకులు కంచిభొట్ల సుబ్రహ్మణ్యశర్మ, గ్రామ పెద్దలు డి.రవి, పి. నాగరాజు, శ్రీహరి, ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చార్మినార్ ఎగ్జిబిషన్

భవానీపురం(విజయవాడపశ్చిమ): స్థానిక పున్నమి ఘాట్ వద్దగల బబ్బూరి గ్రౌండ్స్‌లో హైదరాబాద్‌లో ఉన్న చార్మినార్ నమూనాతో ఏర్పాటు చేసిన చార్మినార్ ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. తమిళనాడుకు చెందిన కళాకారులు దాదాపు 400 మంది 50 రోజుల పాటు శ్రమించి చార్మినార్ నమూనాతో ముఖద్వారాన్ని తీర్చిదిద్దారు. ఈ ఎగ్జిబిషన్‌ను శనివారం సాయంత్రం వ్యాపారవేత్త బబ్బూరి భూపాల్ లాంఛనంగా ప్రారంభించారు. మహిళల కోసం బెంగాలీ కాటన్ శారీస్, లక్నో శారీస్, నైటీస్, కాస్మొటిక్స్, గాజులు వంటి అనేక హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్‌తో పాటు ఫుడ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు పోతుల కృష్ణ అయ్యప్ప మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని చెప్పారు.

అలరించిన భరతనాట్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని ధర్మపథం వేదికపై శనివారం పలువురు చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన హేమంత్ బృందానికి చెందిన పలువురు చిన్నారులు చక్కటి హావభావాలతో నాట్య ప్రదర్శన ఇచ్చారు. అమ్మవారి పంచ హారతుల సేవ అనంతరం ప్రారంభమైన నాట్య ప్రదర్శనను ఆద్యంతం భక్తులు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం చిన్నారులకు ఆలయ ఈవో కె.ఎస్.రామరావు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి, ప్రత్యేక దర్శనం కల్పించారు.

జగనన్న పాలన విప్లవాత్మకం

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



బబ్బెళ్లపాడులో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ జగన్‌మోహనరావు



కోనాయపాలెంలో ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు హారతిచ్చి దీవిస్తున్న మహిళలు



బస్సులో నుంచి డాక్టర్ జగన్‌మోహనరావుతో కరచాలనం చేస్తున్న మహిళ



కోనాయపాలెంలో ప్రచారంలో అభిమానులు

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చరిత్రలో ఎన్నడూ చూడని విప్లవాత్మక పాలనను అందించారని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని బబ్బెళ్లపాడు, మునగాలపల్లి, కోనాయపాలెం, లక్ష్మీపురం, గుడిమెట్ల, కాండ్రపాడు గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన జగన్‌మోహనరావుకు ప్రజలు, పార్టీ శ్రేణులు తీన్‌మార్ వాయిద్యాలు, యువత బైక్ ర్యాలీ, మహిళలు హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత పాలకులకు సాధ్యం కాని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపాలన అందిస్తున్నారన్నారు. నిరుపేదలకు మంచి చేయటమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నైజమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు పారిశ్రామికవేత్తలకు, వ్యాపారులకు కొమ్ముకాయగా, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం తన ఐదేళ్ల పాలనలో నిరుపేదలకు అండగా నిలిచి రూ.2.70లక్షల కోట్లను డీబీటీ రూపంలో నేరుగా ప్రజలకే అందజేశారని గుర్తుచేశారు. మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని ధైర్యంగా చెబుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు.

అభివృద్ధికి చిరునామాలుగా గ్రామాలు..

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు సైతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాయని జగన్‌మోహనరావు తెలిపారు. గతంలో సమస్యలతో కునారిల్లిన గ్రామాలు నేడు సకల వసతులతో కళకళలాడుతున్నాయని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, జడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, బుగ్గినేని సురేష్, మార్కపూడి ప్రసాద్, మోహన్‌రెడ్డి, ఆల ప్రభు, శ్రీను, నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయభాను గెలుపు కోరుతూ ప్రచారం



పేటలో ప్రచారం చేస్తున్న ఉదయభాను సోదరి బేబి, హఫీజున్నీసా, ఇంటూరి శ్రీలత తదితరులు



ఓట్లు అభ్యర్థిస్తున్న ఉదయభాను కోడలు కావ్య



ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచి కమల, సుధా రాణి, నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ జగ్గయ్యపేట పట్టణంలోని ఆయా వార్డుల్లో ఆపార్టీ నాయకులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పదోవార్డులో సామినేని ఉదయభాను సోదరి చాముండేశ్వరి (బేబి), కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య, మున్సిపల్ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్(చిన్నా)సతీమణి శ్రీలత తదితరులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వివరించారు. ఎన్నికలను అడ్డుపెట్టుకుని పింఛన్‌దారులకు వలంటీర్ల ద్వారా పింఛన్లు అందకుండా టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన కుట్రలను ప్రజలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని ప్రజలను కోరారు. విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని), జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా ఉదయభానును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా, కౌన్సిలర్ కాశి అనురాధ, మాజీ కౌన్సిలర్లు ఇంటూరి హైమావతి, గెంటేల భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సలాది సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

గుమ్మడిదూర్రు(పెనుగంచిప్రోలు):సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉండాలని సర్పంచి నక్కా కమల, ఎంపీటీసీ సభ్యురాలు బారు సుధారాణి అన్నారు. విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని), జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను విజయాన్ని కోరుతూ గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు సీఎం జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. టీడీపీ అబద్ధపు ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి సజావుగా కొనసాగాలంటే సీఎం జగనన్న మరోమారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యతను ఓటర్లకు వివరించారు. ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ .ప్రవీణ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సైకలాజికల్ కౌన్సెలింగ్‌తో సమాజ హితం

- ప్రముఖ వైద్యుడు డాక్టర్ సమరం
- స్పార్క్ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం



స్పార్క్ కౌన్సెలింగ్ సెంటర్‌ను తప్రారంభిస్తున్న డాక్టర్ సమరం

పటమట(విజయవాడతూర్పు): ప్రస్తుత సమాజంలో ఉన్న రుగ్మతలను సైకలాజికల్ కౌన్సెలింగ్‌తో తగ్గించే అవకాశం ఉందని వాసవ్య నర్సింగ్ హోమ్ అధినేత ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సమరం తెలిపారు. బెంజ్‌సర్కిల్‌లోని స్పార్క్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకాలజీ రంగంలో రాణించాలంటే సమాజంతో అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైకాలజిస్ట్‌కు ఉండాల్సిన ప్రధాన లక్షణం మానవత్వం అని, సంపాదన కోసం కాకుండా సంతృప్తి కోసం పని చేసినప్పుడు వృత్తిలో రాణిస్తారని తెలిపారు. అనంతరం ఆయన కౌన్సెలింగ్ సెంటర్ ప్రధాన హాల్‌ను ప్రారంభించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ టి.డి విమల కౌన్సెలింగ్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విమల మాట్లాడుతూ.. నగరంలో కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభించిన సెంటర్ అధినేతలు రమేష్, కిషోర్‌లను అభినందించారు. అనంతరం థెరపీ రూమ్‌ను సైకాలజిస్ట్ సంఘం ఏపీఏ ఇండియా జాతీయ అధ్యక్షుడు బి.కృష్ణ భరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కౌన్సెలింగ్ కోసం వచ్చే వారి సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేయాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సెలింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ బి.రమేష్, బి.కిషోర్, సైకాలజిస్ట్‌లు శ్రావణి కృష్ణకుమారి, రమాదేవి, పద్మావతి, ఏఎన్యూ సైకాలజీ విభాగం అధ్యాపకులు అనుపమ, కృష్ణమోహన్, ఏపీఏ ఇండియా కోశాధికారి తేజ, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ ఊ.ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌లో హెర్నియాపై ముగిసిన వర్క్‌షాప్



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): మణిపాల్ హాస్పిటల్స్, అసోసియేషన్ ఆఫ్ వరల్డ్–రెనోవ్డ్ సర్జన్స్ కన్సార్టియం భాగస్వామ్యంతో విజయవాడలోని హోటల్ తాజ్ వివంతాలో రెండు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. హెర్నియాకు సంబంధించి వైద్యరంగంలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనే ఆసక్తి ఉన్న వైద్య నిపుణులు, పలువురు ఔత్సాహికులు ఈ వర్క్ షాప్‌కు హాజరయ్యారు. మణిపాల్ హాస్పిటల్స్‌లోని రోబోటిక్ సర్జన్ డాక్టర్ జె.సురేంద్ర మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్ షాప్ విజయవంతమైందని, దేశ నలుమూల నుంచి 200 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారన్నారు. 18 లైవ్ ఆపరేషన్లు(ఓపెన్, లాపరోస్కోపిక్, రోబోటిక్) జరిగాయని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధాకర్ ఈ వర్క్‌షాప్ ప్రాముఖ్యతను వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

జి.కొండూరు: తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం బాటిళ్లతో వస్తున్న వ్యక్తిని జి.కొండూరు మండల పరిధి గంగినేని స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. జి.కొండూరు ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ సున్నంపాడు గ్రామానికి చెందిన కలుగూరి శ్రీనివాసరావు, ఖమ్మంజిల్లా, కొత్తపాలెం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లతో తన ద్విచక్ర వాహనంపై జి.కొండూరు వైపు వస్తూ పట్టుబడ్డారని చెప్పారు. అతని నుంచి ద్విచక్ర వాహనంతో పాటు 50 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ఎన్నికల్లో విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

పరిశీలకులు నరేందర్‌సింగ్ బాలి



నందిగామలో మాట్లాడుతున్న ఆర్వో రవీంద్రరావు



పీవో, ఏపీవోలకు సూచనలిస్తున్న పరిశీలకులు నరేందర్‌సింగ్ బాలి

జగ్గయ్యపేట: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు నరేందర్‌సింగ్ బాలి సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్‌కేంద్రాల అధికారులు(పీవో), అసిస్టెంట్ పోలింగ్ కేంద్రాల అధికారులు(ఏపీవో)లకు శనివారం శిక్షణతరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా నరేందర్‌సింగ్ బాలి మాట్లాడుతూ పోలింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవీఎంలు, వీవీ ప్యాట్ల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనడాన్ని గొప్ప అవకాశంగా భావించి, అత్యంత చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.

పోలింగ్ రోజున సంబంధిత పోలింగ్‌కేంద్రంలో పీవోదే పూర్తి అధికారమన్నారు. రీ పోలింగ్‌కు ఎక్కడ అవకాశం లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. వ్యక్తిగత అభిప్రాయాలకు తావులేకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాలను కచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు గైర్హజరైతే షోకాజ్ నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఏఆర్వో, తహశీల్దార్ శేషగిరిరావు, డిటి నాగరాజు, ఆర్ఐ ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం నరేందర్‌సింగ్ బాలి జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు, చిల్లకల్లు, అనుమంచిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లను సమీక్షించారు.

నందిగామలో..

నందిగామ: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులంతా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని నందిగామ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ రవీంద్రరావు సూచించారు. నందిగామ నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరుకానున్న పీవోలు, ఏపీవోలకు స్థానిక కెవిఆర్ కళాశాల ప్రాంగణంలో శనివారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల విధులపై సంపూర్ణ అవగాహన కల్పించారు.

ఫ్యానుగుర్తుపై రెండు ఓట్లు వేద్దాం...
మన జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకువద్దాం...







మన స్థానికులు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజల మనిషి
నవ నందిగామ నిర్మాణకులు, నందిగామ నియోజకర్గంలో ప్రతి గ్రామం
అభివృద్ధి కొరకు పరితపించే మంచి మనిషి మన డాక్టర్ గారు

శ్రీ మొండితోక జగన్‌మోహనరావు గారు

YSR కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా

శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు

YSR కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంట్ (MP) అభ్యర్థిగా
పోటీచేయుచున్నారు.

కావున తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్‌గుర్తుపై వేసి
అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన

మరో మారు..
మన డాక్టరు గారు



మన ఎన్నికల గుర్తు
ఫ్యాన్

పోలీంగ్ తేది :
13-05-2024

గత 59 నెలలుగా
నందిగామ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి

* 100 పడకల ఆస్పత్రి శంకుస్థాపన జరిగి నిర్మాణ దశలో ఉంది భవిష్యత్తులోవైద్య కళాశాలగా కూడా రూపాంతరం చెందుతుంది.
* కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయటం జరిగింది.. * దశాబ్దాల నాటి కల అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశాము.
* జిల్లాలో ప్రథమంగా నందిగామ పట్టణంలో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు * వ్యవసాయ మార్కెట్ కమిటీలో భూసార మరియు విత్తన పరిశోధన కేంద్రం ఏర్పాటు* పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశాము. * బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అభివృద్ధి చేసాము.
* పశువుల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటు. * నందిగామ నగర పంచాయతీ నుంచి పురపాలక సంఘంగా ఉన్నతి.
* నందిగామ పట్టణంలోని డ్రైన్లు మరియు CC రోడ్లు నిర్మించాము .* సీఎం రోడ్డును విస్తరించి ఎన్టీఆర్ రోడ్డుగా నామకరణం చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు
* నందిగామ ప్రధాన రహదారులు చందర్లపాడు, రామన్నపేట రోడ్లను విస్తీర్ణం చేసి అభివృద్ధి చేస్తున్నాం.
* గాంధీ సెంటర్లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన అతి పెద్ద నట్ & బోల్ట్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశాము.
* గాంధీ సెంటర్ అభివృద్ధి మరియు సెంటర్లో ప్రముఖుల విగ్రహాలు క్రమ పద్దతిలో ఏర్పాటు * అనాసాగరంలో వై.ఎస్.ఆర్., & వి.ఎం. రంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు
* రూ. 1.30 కోట్లతో నందిగామ రామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి మరమ్మతులు మరియు నూతన రథం ఏర్పాటు చేశాము.
* అనాసాగరంలో వాటర్ రిజర్వాయర్ మరియు పైప్ లైన్స్ ఏర్పాటు చేసాము. * నందిగామ పట్టణంలోని శతాబ్ద కాలం నాటి డ్రైనేజి ప్రక్షాళన చేసి దానిమీద డాక్టర్ జగనన్న వాక్ వే ను ఏర్పాటు చేసాము. * అనాసాగరం, డివిఆర్ కాలనీలో అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ నిర్మించారు.
* నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు మూడు జగనన్న కాలనీల ఏర్పాటు. * నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి మరియు అదనపు తరగతి గదుల నిర్మాణం చేయటం జరిగింది.* శతాబ్దాల కాలం నాటి కోనేరు ప్రక్షాణలకు శ్రీకారం.
* రైతులకు రాయితీపై అత్యాధునిక వ్యవసాయ యంత్ర సామాగ్రిని అందిస్తున్నాం.
* జగనన్న సురక్ష శిబిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేశాము.
* జాబ్ మేళా నిర్వహించి 334 మంది నిరుద్యోగులకు మంచి జీతభత్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగింది.
* నందిగామ పట్టణంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న 300 మంది అభ్యర్థులకు ఉచిత భోజన వసతితో శిక్షణ అందించటం జరిగింది.



కోవెలమూడి వెంకట నారాయణ
YSRCP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, Ex. MPP నందిగామ

నందిగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే
మరోమారు మన డాక్టర్ గారే ఎమ్మెల్యే కావాలి

వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, నందిగామ నియోజకవర్గం